# హైదరాబాద్‌కు మహార్దశ!

■ కొత్తగా 31 ఫ్లై ఓవర్లు, 17 అండర్ పాస్‌లు

హైదరాబాద్-నవభూమిబ్యూరో

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ పెరిగిపోతోంది. ట్రాఫిక్ రద్దీ కారణంగా నగరవాసులు నిత్యం అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ సిటీలో మౌలిక సదుపాయాలు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగంగా ప్రణాళిక తీసుకొచ్చింది. ఈ మేరకు బడ్జెట్ ప్రసంగంలో ఈ ప్రణాళికకు సంబంధించిన వివరాలను ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. నగరంలో 31 ఫ్లైఓవర్లు.. ఈ ప్రాజెక్టులో భాగంగా కొత్తగా 31 ఫ్లై ఓవర్లు నిర్మించనున్నట్లు ఆర్థిక మంత్రి భట్టి వెల్లడించారు. అంతేకాక 17 అండర్ పాస్ లు కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు వివరించారు. వీటితోపాటు నగరంలోని 10 రహదారులను విస్తరించి ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు స్పష్టం చేశారు. రూ.7 వేల 032 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో పనులు ప్రారంభించబోతున్నామని ఈ మేరకు అసెంబ్లీ సభా వేదికగా బడ్జెట్ స్పీచ్ లో వివరించారు. వీటికి తోడు మరో 150 కోట్ల రూపాయలతో హైదరాబాద్ సిటీ సుందరీకరణ పనులు కూడా ప్రారంభించినట్లు వెల్లడించారు. హైదరాబాద్ సిటీ భవిష్యత్ అవసరాలు, రాబోయే రోజుల్లో పెరగనున్న బైక్స్, కార్లు, ఇతర వాహనాల రద్దీకి అనుగుణంగా రేవంత్ సర్కార్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇక డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క 2025-26 వార్షిక బడ్జెట్ ను ఈ రోజు అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. 3,04,965 కోట్లతో బడ్జెట్ ప్రతిపాదనలను సమర్పించారు. కాగా, ఈ బడ్జెట్ లో భట్టి రెవెన్యూ వ్యయం - రూ.2,26,982 కోట్లుగా పేర్కొన్నారు. మూలధన వ్యయం- రూ.36,504 కోట్లు గా పేర్కొన్నారు. బడ్జెట్ లో కీలక అంశాలను ప్రస్తావించారు. ప్రస్తుత ధరల ప్రకారం జీఎస్ పీ రూ.16,12,579 కోట్లుగా పేర్కొన్నారు. గతేడాదితో పోలిస్తే వృద్ధిరేటు 10.1 శాతం నమోదు అయినట్లు వెల్లడించారు. ఇక.. ఈ బడ్జెట్ లో మహిళలు - రైతుల కోసం కీలక ప్రతిపాదనలు.. కేటాయింపులు చేసారు.






# నవభూమి హైదరాబాద్

20 మార్చి ,2025 గురువారం | పేజిలు:7

www.epaper.navabhoomi.in


# 6 గ్యారెంటీలు గోవిందా.. గోవిందా..

■ కాంగ్రెస్ బడ్జెట్‌పై కేటీఆర్ ఫైర్



**హైదరాబాద్,నవభూమి ప్రతినిధి, మార్చి19:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి ధ్వజమెత్తారు. ఇవాళ శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై కేటీఆర్ నిప్పులు చెరిగారు. బడుగు, బలహీన వర్గాలను మోసం చేసేలా ఈ బడ్జెట్ ఉందని మండిపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీతో పాటు ఆరు గ్యారెంటీల ఊసే లేదని కేటీఆర్ విరుచుకుపడ్డారు. శాసనసభ వాయిదా పడిన అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కేటీఆర్ మాట్లాడారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇవాళ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఈ రోజు రాష్ట్రంలోని పేదలు, రైతులు, ఆడబిడ్డలు అందరూ కూడా ఆశగా ఎదురు చూశారు. కానీ ఒక్క మాటలో చెప్పాలంటే భట్టి విక్రమార్క సుదీర్ఘ ఉపన్యాసం విన్న తర్వాత మాకు అర్థమైందంటే ఆరు గ్యారెంటీలు గోవిందా గోవిందా అని అర్థమైంది. ఆరు గ్యారెంటీలకు తిలోదకాలు వేశారు, పాతరేశారని స్పష్టంగా అర్థమైంది. ఇది కాంగ్రెస్‌కు రెండో బడ్జెట్. ఈ బడ్జెట్‌ను చూసిన తర్వాత మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రూ. 2500 నూరు రోజుల్లో ఇస్తామని ఓట్లు వేయించుకుని గెలిచి.. ఇప్పుడు మమ్మల్ని మోసం చేస్తున్నారని మహిళలు మండిపడుతున్నారు. మహిళలు నిరాశలో ఉన్నారు. 4 వేల పెన్షన్ ఇస్తామని చెప్పి పెద్ద మనషులు మోసం చేశారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ బడ్జెట్‌లో 420 హామీలు గురించి కూడా ప్రస్తావించలేదు. ఆరు గ్యారెంటీలు, నూరు రోజులు అని సొల్లు పురాణం చెప్పి అఫిడవిట్లు రాసి.. ఇవి భగవద్గీతతో సమానం అని అబద్దాలతో ఓట్లు వేయించుకుని వాటికి ఇవాళ పాతరేశారు. ఒక్క హామీ కూడా అమలు కాలేదు. తులం బంగారం దిక్కు లేదు.. మహాలక్ష్మికి దిక్కు లేదు. పెన్షన్లకు పాతరేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో నేతన్నలకు పెద్దపీట వేస్తూ రూ. 1200 కోట్ల బడ్జెట్ పెడితే.. ఇవాళ రూ. 370 కోట్లకే పరిమితమైపోయింది. ఆటో డ్రైవర్లు 100 మందికి పైగా ఆత్మహత్య చేసుకున్నారు. వారికి చెప్పిన ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు గురించి అతిగతి లేదు. వారి గురించి ఒక్క మాట లేదు. స్విగ్గీ, జొమాటో, ఇతర యాప్స్ ద్వారా ఫుడ్ డెలివరీ చేసే బాయ్స్‌కు గిగ్ వర్కర్స్ బోర్డు పెడుతామని చెప్పి మోసం చేశారు. కేసీఆర్ ప్రభుత్వ ఉద్యోగులకు న్యాయం చేసి 73 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చారు. వారికి ఇంకా ఎక్కువ మేలు, న్యాయం చేస్తామన్నారు. వారి గురించి ఒక్క మాట కూడా బడ్జెట్‌లో చెప్పలేదు. పీఆర్సీ, డీఏల గురించి ప్రస్తావించలేదు. ఆడబిడ్డలకు తీరని తీవ్రమైన అన్యాయం జరిగిందని కేటీఆర్ పేర్కొన్నారు.బలహీన వర్గాల సోదరులకు ద్రోహం చేశారు. యాదవ సోదరులకు గొర్రెలు ఇస్తామని నమ్మబలికి వారి ప్రస్తావనే లేదు. ఆ పథకం ఊసే లేదు. అంబేద్కర్ అభయహస్తం కింద 12 లక్షలు ఇస్తామన్నారు.. కానీ దళితులకు వెన్నుపోటు పొడిచారు. కనీసం మాట కూడా ప్రస్తావించలేదు. దళిత, గిరిజన సోదరులను మోసం చేశారు. అధికారంలోకి రాగానే తొలి ఏడాది 2 లక్షల ఉద్యోగాలని రాహుల్ నరికిండు. ఇవాళ నిరుద్యోగుల గురించి ప్రస్తావన లేదు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ విషయంలో మందికి పుట్టిన బిడ్డలు మా బిడ్డలని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూసి రాష్ట్రంలోని నిరుద్యోగులు నవ్వుతున్నారు. కేసీఆర్ ఉద్యోగాలు ఇస్తే.. కాగితాలు ఇచ్చిన సన్నాసులు మీరు. 2 లక్షల ఉద్యోగాల గురించి డిమాండ్ చేస్తున్నా.. దరమ్ముంటే రా రాహుల్ గాంధీ.. అశోక్ నగర్‌కు రా.. చర్చ పెట్టి ఉద్యోగాల భర్తీ ఏమైందో చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను. నిరుద్యోగ భృతి, యువ వికాసం అన్నారు. వీటి గురించి ఒక్క మాట లేదు. విద్యాభరోసా కార్డు గురించి ప్రస్తావన లేదు. ఉన్న గురుకులాలను నిర్వహించలేని అసమర్థులు వీరు.. 80 మందికి పైచిలుకు పిల్లలు చనిపోతే నివారించలేని వారు.. కొత్త స్కూల్స్ కడుతామని బిల్డప్స్ ఇస్తున్నారు.. సిగ్గు పడాలని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు.


అధికారంలోకి రాగానే తొలి ఏడాది 2 లక్షల ఉద్యోగాలని రాహుల్ నరికిండు. ఇవాళ నిరుద్యోగుల గురించి ప్రస్తావన లేదు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ విషయంలో మందికి పుట్టిన బిడ్డలు మా బిడ్డలని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూసి రాష్ట్రంలోని నిరుద్యోగులు నవ్వుతున్నారు. కేసీఆర్ ఉద్యోగాలు ఇస్తే.. కాగితాలు ఇచ్చిన సన్నాసులు మీరు. 2 లక్షల ఉద్యోగాల గురించి డిమాండ్ చేస్తున్నా.. దరమ్ముంటే రా రాహుల్ గాంధీ.. అశోక్ నగర్‌కు రా.. చర్చ పెట్టి ఉద్యోగాల భర్తీ ఏమైందో చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను. నిరుద్యోగ భృతి, యువ వికాసం అన్నారు. వీటి గురించి ఒక్క మాట లేదు. విద్యాభరోసా కార్డు గురించి ప్రస్తావన లేదు. ఉన్న గురుకులాలను నిర్వహించలేని అసమర్థులు వీరు.. 80 మందికి పైచిలుకు పిల్లలు చనిపోతే నివారించలేని వారు.. కొత్త స్కూల్స్ కడుతామని బిల్డప్స్ ఇస్తున్నారు.. సిగ్గు పడాలని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు


# పసిపిల్లల విక్రయిస్తున్న అంతర్రాష్ట్ర ముఠాల పట్టివేత

- వివిధ రాష్ట్రాల్లో పిల్లల విక్రయాలు
- 25 మంది పసి పిల్లలను విక్రయించిన ముఠా
- 16 మందిని రెస్క్యూ చేసి, 9 మంది ఆచూకీకై ఆరా..
- తాజాగా 27 మంది అరెస్ట్
- రాచకొండ సీపీ సుధీర్‌బాబు వెల్లడి



హైదరాబాద్-నవభూమిబ్యూరో

పసిపిల్లలను విక్రయిస్తున్న అంతర్రాష్ట్ర విక్రయ ముఠాలకు చెందిన భారీ నెట్‌వర్క్‌ను రాచకొండ పోలీసులు ఛేదించి 16 మందిని రెస్క్యూ చేయగా.. మరో 9 మంది ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నారు. గుజరాత్ నుంచి హైదరాబాద్‌కు పసిపిల్లలను విక్రయిస్తున్న ముఠాను గత నెలలో మల్కాజిగిరి ఎస్‌ఓటీ, చైతన్యపురి పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. ఆ ముఠాలోని నిందితులను విచారించగా.. ఐదు మాడ్యూల్స్ సమాచారం లభించిందని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు వెల్లడించారు. బుధవారం ఎల్బీనగర్‌లోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ ఘటనకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. హైదరాబాద్‌కు చెందిన కోల కృష్ణవేణి, దీప్తి ముఠా గజరాత్‌కు చెందిన వందనతో కలిసి పసిపిల్లలను విక్రయిస్తున్నట్లు గుర్తించి గత నెలలో అరెస్ట్ చేసి నలుగురు పసిపిల్లలను రెస్క్యూ చేసి, ఆ పసిపిల్లలను కొనుగోలు చేసిన వారిని సైతం అరెస్ట్ చేశామన్నారు. ఈ ముఠాలోని ముగ్గురు ప్రధాన నిందితులను విచారించగా.. వారు నిర్వహించిన వేర్వేరు నెట్ వర్క్‌లకు సంబంధించిన సమాచారం లభించిందని సీపీ వివరించారు. దాని ఆధారంగా పసిపిల్లల నెట్‌వర్క్‌ను ఛేదించేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, వెస్ట్‌బెంగాల్, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు విస్తరించిన ఈ నెట్‌వర్క్‌పై ఆరా తీయగా.. తాజాగా 10 మందిని రెస్క్యూ చేశామన్నారు.

# విద్యార్థులకు ఉచితంగా ఎగ్జామ్ మెటీరియల్

## మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా






**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 19:** పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఉచితంగా పరీక్షల సామాగ్రిని అందజేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల ఖాజాగూడ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు బుధవారం వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సాయిబాబా 10వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ప్రతి సంవత్సరం లాగే కొమిరిశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎగ్జామ్ పాడ్స్, పెన్స్, పెన్సిల్, జామెట్రీ బాక్స్, స్కేల్ లను అంచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్ రెడ్డి, ఎఎస్ఐ ఎండీ రహీం, గాలి నరహరి, రాంభూపాల్ రెడ్డ్, సయ్యద్ అహ్మద్, జ్యోత్స్న, వీణమ్మ, వేంకటేష్, పాల్గొన్నారు

# బిసి రిజర్వేషన్లు 42 శాతం రిజర్వేషన్లు బిల్లు పాస్ పట్ల

## ఆల్వాల్ కాంగ్రెస్ నాయకుల హర్షం



**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి, మార్చు 19:** వాడ వాడల సంబరాలలో మరిగిన కాంగ్రెస్ శ్రేణులు బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించుట ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించుటకు యువతకు రాజీవ్ వికాస్ పథకం అసెంబ్లీలో ఆమోద ముద్ర వేశారు దేశంలోనే కులగనన చేసి బీసీలకు 42 శాతం ఆమోదం తెలిపిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని ప్రశంసలు తెలియజేశారు. మూడు బిల్లులకు ఆమోదం తెలిపినందుకు సీఎం రేవంత్ రెడ్డికి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి సి ఎల్ యాదగిరి కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ లక్ష్మీకాంత రెడ్డి బొబ్బిలి సురేందర్ రెడ్డి కృష్ణ గౌడ్ రాజసింహారెడ్డి నాగేశ్వరరావు ఉదయ్ కుమార్ బలవంత రెడ్డి అల్వాల్ సర్కిల్ అధ్యక్షురాలు వీనస్ మేరీ పద్మ లావణ్య గాయత్రి శశికళ రమాదేవి విజయ నిర్మల లక్ష్మి జ్యోతి పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు

# జలమండలి కార్యాలయం ముందు జనసేన ధర్నా

- శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ డాక్టర్ మాధవ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి19:** తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జనసేన పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ కొత్త మాధవ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా చేశారు. "నమస్తే శేరిలింగంపల్లి" కార్యక్రమంలో భాగంగా 19వ రోజు బుధవారం మంచినీటి సరఫరా సమస్యపై శేరిలింగంపల్లి ఇంచార్జ్ డాక్టర్ మాధవ రెడ్డి, జనసైనికులు, వీరమణులతో కలిసి జలమండలి కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. చందానగర్ డివిజన్‌లోని బిక్షపతి నగర్ ప్రాంతంలో గత రెండేళ్లుగా నీటి పైప్‌లైన్ పగిలిపోయి తాగునీరు మురికి కాలువలో కలుస్తూ వృథా అవుతోందని తెలిపారు. స్థానిక ప్రజలు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత



అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం లేదని ఆరోపించారు. ఈ సమస్యను 15 రోజుల క్రితం అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎవరూ పట్టించుకోకపోవడంతో నిరసన చేపట్టామని చెప్పారు. అనంతరం జలమండలి జనరల్ మేనేజర్ నారాయణకు వినతిపత్రం అందజేశారు. జీఎం స్పందిస్తూ ఈ సమస్యను వారం రోజులలోగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో నిరసనను తాత్కాలికంగా విరమించారు. మంచినీటిని వృథా చేసే వారిపై, నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జనసేన నాయకులు ఉలిసి శ్రీనివాసరావు, శేషవరపు నిరంజన్ కుమార్, చవిడిశెట్టి శ్రీనివాసరావు, అడ్డాల ఏడుకొండలు, అడ్డాల భూలోకరావు, పంతాల శ్రీరంగ, వెన్నెల, సాయి, కృష్ణారావు, వేముల వీరభద్ర, వీర మహిళ నాగలక్ష్మి, జన సైనికులు, బిక్షపతి ఎంక్లేవ్ కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు

# శేరిలింగంపల్లిలోని 64 చెరువులను అభివృద్ధి చేస్తాం

- పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ




**శేరిలింగంపల్లి- నవభూమి ప్రతినిధి, మార్చి 19:** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని 64 చెరువులను అభివృద్ధి చేస్తామని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. మియపూర్ డివిజన్ పరిధిలోని పటేల్ చెరువు, పెద్దకుడి చెరువు, రామసముద్రం కుంట, నాయనమ్మ కుంట చెరువుల అభివృద్ధి, సుందరీకరణకు శ్రీకారం చుట్టారు. నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ, ఐజియుఎస్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువులసుందరీకరణ పనులకు మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ మల్లిగవాడ్, బ్యాంక్ ప్రతినిధులతో కలిసి పిఎసి చైర్మన్ గాంధీ



బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 64 చెరువులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. చెరువుల సుందరీకరణతో మురుగు నీరు చెరువులో కలవకుండా ప్రత్యేకంగా చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ (యుజిడి) నిర్మాణం, అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం, వాకింగ్ ట్రాక్, ఫెన్సింగ్ వంటి పనులు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చందానగర్ సర్కిల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కెయస్ రవి, నెక్సస్ సెలెక్ట్ మాల్స్ హైదరాబాద్ సెంటర్ హెడ్ విషాంత్ దుగ్గల్, ట్రస్ట్ ముంబయి హర్ష బర్ద, ఐజియుఎస్ ప్రతినిధులు నికిత్ కుమార్, ఈదర ఫణీంద్ర, ఐటీ సంస్థ ప్రతినిధులు రామ్ బొట్ట, చైతన్య, మాల్స్ ప్రతినిధులు, నాయకులు మర్రాపు గంగాధర్ రావు, ప్రతాప్ రెడ్డి, ఎండి అన్వర్ షరీఫ్, మహేందర్ ముదిరాజ్, కాలనీల అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# కలెక్టరేట్‌ను ముట్టడించిన ఆశా వర్కర్లు

- ఆశా వర్కర్లకు కనీస వేతనం 18 వేలు చెల్లించాలి
- ఉద్యోగ భద్రతతో పాటు,. ఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలి

**మేడ్చల్ - మార్చి 19:(నవభూమి బ్యూరో )** సమస్యల సాధనకై ఆశా వర్కర్లు కలెక్టరేట్ ను ముట్టడించారు. సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పెద్ద ఎత్తున ఆశ వర్కర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఏ అశోక్ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతనం 18 వేలు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ రిటైర్మెంట్ బెనిఫిట్ పెన్షన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం రేవతి కళ్యాణి, ఏ హేమలత లు మాట్లాడుతూ ఆశా ల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ఆశాలకు వేతనాలు పెంచడంతోపాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి ఏ ఉన్నికృష్ణన్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దకు వెళ్లి తమ సమస్యలను చెప్పుకుందాం అంటే జిల్లాల్లోని ఆశా కార్యకర్తలను రాత్రికి రాత్రి ఎక్కడికక్కడ అరెస్టు చేయడం సిగ్గుమాలిన చర్య అని పేర్కొన్నారు. ఇప్పటికీ 300 మంది ఆశా వర్కర్లను, సిఐటియు జిల్లా నాయకులు రాజశేఖర్, లింగస్వామి ని అరెస్టు చేశారని, వారిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో షామీర్పేట్ సిఐటియు కార్యదర్శి కృష్ణప్ప, జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.



## ఇన్ ట్యూన్ వస్త్రాలయం ఘనంగా ప్రారంభోత్సవం






**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి -** 19 మార్చ్ ఆనంద్ నగర్ బండ్లగూడలో ఇన్ ట్యూన్ వస్త్రాలయం ఘనంగా ప్రారంభోత్సవం మేనేజర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో పదకొండు బ్రాంచీలు ఉన్నాయి మా ప్రత్యేకతలు లేడీస్ వేర్ కిడ్స్ వేర్ వెస్టన్ ఆల్ వెరైటీస్ అందుబాటులో ఉండే వస్త్రాలయం నాణ్యమైన దుస్తువులు అందించడమే షాపుల ప్రత్యేకతలు, ప్రజల ఆదర అభిమానాలు చూడగొన్న వస్త్రాలయాలు మావి అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో షాపింగ్ మాల్స్ సిబ్బంది కస్టమర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పది పరీక్షలు రాస్తున్న విధ్యార్థులకు స్టేషనరీ సామాగ్రి అందజేత

**కుత్బుల్లాపూర్ - మార్చి 19:(నవభూమి ప్రతినిధి)** పది పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో, విద్యార్థులకు ప్రోత్సాహం కల్పిస్తూ ఎన్ఎస్ యుఐ రాష్ట్ర కార్యదర్శి రాకేష్ ముదిరాజ్ నేడు నెహ్రూ నగర్ జడిహెచ్ పాఠశాలలో పరీక్షలకు అవసరమైన స్టేషనరీ సామాగ్రిని విద్యార్థులకు పంపిణీ చేశారు..ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎన్ఎస్ యుఐ ష్ట్ర అధ్యక్షుడు వెంకటస్వామి, ఎన్ఎస్ఐ నేషనల్ లీగల్ సెల్ సభ్యుడు అక్బర్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ థామస్ పాల్గొన్నారు. అదేవిధంగా కుత్బుల్లాపూర్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ అరుణ్ గౌడ్ , జెనరల్ సెక్రటరీ డోరా అరుణ్ గజులరామారం డివిజన్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సల్మాన్ , ఎన్ఎస్ ఐసభ్యులు బండి సాయి , వర్ధన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, పరీక్షలు ఓ అవకాశం. ఈ దశలో మేమంతా మీకు అండగా ఉంటాం. మీరు ధైర్యంగా ముందుకు సాగండి" అన్నారు





## బాసర క్షేత్ర సమీపంలో ఘనంగా మాసోత్సవ పూజలు

- పలువురు కళాకారులకు ప్రశంసా పత్రాల పంపిణీ
- ఏప్రిల్ 20 న కూచిపూడి ,భరతనాట్య పోటీలు







**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో బాసర క్షేత్రంలో శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయ సమీపములో శివ యోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమమం ( కోటి పార్థివలింగ స్తూప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిరము ) మాసోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమములు, అధ్యాత్మిక ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు వైభవం గా జరిగినవి. ముందుగా దీపారాధన,కలశ స్థాపన, పుణ్యాహవచనము ,లక్ష్మీ గణపతి, వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య, కోటి పార్థివ లింగ సహిత ద్వాదశ జ్యోతిర్లింగాలకు మహా రుద్రాభిషేకము , కుంకుమార్చన ,గణపతి, నవగ్రహ ,రుద్ర ,సరస్వతి హెూమములు, భూదాన సంకల్ప పూజ, మరియు అన్నదానము ఘనంగా జరిగింది. .సాంస్కృతిక కార్యక్రమములో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు పొందిన , 1 సంభాషణ సంస్కృత మాస పత్రిక సంపాదకులు, సంస్కృత ఉపన్యాసకులు డా రాజేంద్ర ప్రసాద్ కు లిఉత్తమ ఆధ్యాత్మిక సేవ పురస్కారంలి నాట్య గురువులు హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీ కృష్ణవేణి కళా నిలయం అకాడమి వ్యవస్థాపక అధ్యక్షులు , నాట్య గురువులు శ్రీ కాంచన, శ్రీ నాట్యం డ్యాన్స్ అకాడమి వ్యవస్థాపక అధ్యక్షులు నాట్య గురువులు విజయలక్ష్మి లకు ఉత్తమ సాంస్కృతిక నాట్య సేవా పురస్కారం శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి వ్యవస్థాపక అధ్యక్షులు శివ శ్రీ నిర్మల సంధ్య అంబికానాథ శర్మ దంపతులు అందజేశారు. ఉత్తమ ఆధ్యాత్మిక భక్తి సేవ పురస్కార గ్రహీత డా రాజేంద్ర ప్రసాద్ సభలో మాట్లాడుతూ బాసర సరస్వతి క్షేత్రము లో ఈ పురస్కారం తీసుకోవడము ఆనందంగా , గర్వం గా ఉందన్నారు. బాసర సరస్వతి దేవాలయం సన్నిధి లో వ్యయ ప్రయాసలకు ఓర్చి ప్రతి నెల మాసోత్సవం లో భాగంగా పూజ కార్యక్రమములు, సంగీత, సాహిత్య, నృత్య, ధార్మిక , ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం చాలా గొప్ప విషయమని ప్రశంసించారు. ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శివ శ్రీ నిర్మల అంబికానాథ శర్మ సభలో మాట్లాడుతూ ఏప్రిల్ 20 న బాసర సరస్వతి క్షేత్రము లో శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమం మాసోత్సవం సందర్భమూ గా భరత నాట్య, కూచిపుడి నాట్య ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు ఆసక్తి గల నాట్య గురువులు 9948332032 ఈ నెల 25 లోపు సంప్రదించి మీ సంస్థ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. నాట్య గురువుల శిష్యులు చేసిన నాట్యము చూపరులను ఆకుట్టుకుంది. బొల్లా ప్రగడ శశి శర్మ అష్టావధానం నిర్వహించారు .నిర్మల్ పట్టణ వాస్తవ్యులు ప్రముఖ వ్యాపారవేత్త నూకల దయాకర్ మాధవి దంపతులు, నిజామాబాద్ పట్టణ వాసులు వ్యాపార వేత్త దొంతుల చంద్రశేఖర్, ధనలక్ష్మి దంపతులు కోమటి కొండాపురం నివాసులు పల్లికొండ శ్రీనివాస్ స్వప్న దంపతులు, తదితరులు పాల్గొన్నారు

## ఇచ్చిన మాట ప్రకారం

## తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది

- కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీ దేశంలో ఈ దేశ అభివృద్ధిలో కీలక భూమిక పోషించింది
- కాంగ్రెస్ ప్రభుత్వం మాటకు కట్టుబడి 42 శాతం బీసీలకు అసెంబ్లీలో బిల్లు పాస్ చేయించింది





**కూకట్‌పల్లి, మార్చి 19, (నవభూమి ప్రతినిధి) :** ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ది అని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. బుధవారం కూకట్ పల్లి నియోజకవర్గం లోని ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరుందిన కే.పి.హెచ్.బి కాలనీలో ఎస్ ఎస్ ఆర్ కార్యాలయం వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కేటాయిస్తూ అసెంబ్లీలో బిల్లు పెట్టి పాస్ చేయించడం అభినందనీయమన్నారు. భారతదేశానికి స్వతంత్రం తీసుకువచ్చింది కాంగ్రెస్ పార్టీ దేశంలో ప్రాజెక్టులు కట్టింది, పరిశ్రమలు పెట్టి ఈ దేశ అభివృద్ధిలో కీలక భూమిక పోషించిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కేటాయిస్తామని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ హామీ మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చారన్నారు. ఆయన నాయకత్వంలో రాష్ట్ర అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టి ఆమోదింప చేయడం బీసీ వర్గాలకు భవిష్యత్తులో రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా ఎంతో న్యాయం జరుగుతుందని ఆశ భవం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తులో సైతం ఇచ్చిన హామీల కట్టుబడి పని చేస్తూ రాష్ట్ర సమాగ్రాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్లతో పాటు ఎస్సీ రిజర్వేషన్ల బిల్లు సైతం అసెంబ్లీలో పెట్టి ఆమోదింప చేయడం ఇది దేశ రాజకీయ చరిత్రలో మరుపురాని ఘట్టమన్నారు.ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే బి సంజీవరావు, కంటెస్టూడ్ కార్పొరేటర్ బి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుమార్ యాదవ్, రాజు ముదిరాజ్, కొమ్ము బాబురావు, గిరి నాయుడు, రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పని చేసే కార్మికులకు 7వ తేదీ లోపు జీతాలు చెల్లించాలి

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వి. శ్రీనివాస్



**కుత్బుల్లాపూర్ - మార్చి 19:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లో పని చేసే కార్మికులకు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతి నెల జీతలు సమయానికి రాకపోవడం వల్ల నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ షాబీర్ అలీ గారికి ఏఐటీయూసీ నాయకులు పాలాభిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి వి. శ్రీనివాస్, ఏఐటీయూసీ మున్సిపల్ రంగం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఉజ్జయిని హరినాథ్ రావు ముఖ్య అధితిగా హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లో పని చేసే కార్మికులు మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతి నెల జీతం ఆలస్యంగా వస్తుంది. దాని వాళ్ళ వారు ఇల్లు కిరాయిలు ఇతర నిత్యావసరాలకు ఇబ్బంది కలుగుతుంది కనుక కనీసం ప్రతి నెల 7వ తేదీ లోపు జీతాలు చెల్లించాల్ని డిమైండు చేశారు. జీతభాత్యాల, వేతనాల చట్టం ప్రకారం ప్రతి నెల 7వ తేదీ లోపే చెలించాలని వారు గుర్తు చేశారు. కనుక వెంటనే జీతాలు చెలించాలని వారు డిమైండు చేశారు. అలాగే మున్సిపల్ కార్మికులకు చెప్పులు, చీపురులు, మిగతా కిట్ ఇవ్వవాలని వారు కోరారు.

## శ్రీ శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి కైంకర్య పునఃప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ - మార్చి 19:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని ఇందిరాగాంధీనగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి కైంకర్య పునఃప్రారంభోత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.అనంతరం గుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి.. వేద పండితుల ఆశీర్వచనాలు స్వీకరించారు..అమ్మవారి సన్నిధిలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ నీ శాలువాతో సత్కరించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ..శ్రీ శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి కైంకర్య పునఃప్రారంభోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు.నల్లపోచమ్మ తల్లి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు..ఈ కార్యక్రమంలో శంకర్ గౌడ్, గోపాల్ యాదవ్, మోహన్ గౌడ్, నవాజ్, మడికే విజయ్ , నర్సింగ్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్,ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, భక్తులతో పాటు తదితరులు పాల్గొన్నారు





## ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీక

- కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ
- ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే గాంధీ, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కూకట్ పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి



**కూకట్ పల్లి, మార్చి 19, (నవభూమి ప్రతినిధి) :** ఇఫ్తార్ విందులు మత సామరాస్యానికి ప్రతీక అని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ అన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం



బాలాజీ నగర్ డివిజన్ లో మొయిజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా ఆయనతో పాటు పీఏసీ ఛైర్మన్, ఎమ్మెల్యే ఆర్కెపూడి గాంధీ, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కూకట్ పల్లి ఏసిపి శ్రీనివాసరావు, కూకట్ పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే బి సంజీవరావు, సాదు ప్రతాపరెడ్డి, కర్కపెంటన్న, జున్ను భాష, అక్బర్, నజీర్, రహేమ్మన్, కొమ్ము బాబు, రాజా ముదిరాజ్, కృష్ణారెడ్డి, గిరి నాయుడు, తదితరులు పాల్గొని ముస్లీం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లీం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## మహీంద్రా విశ్వవిద్యాలయంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశాలు

**కుత్బుల్లాపూర్ -మార్చి 19: (నవభూమి ప్రతినిధి) 2025:** మహీంద్రా విశ్వవిద్యాలయం 2025-26 విద్యా సంవత్సరానికి పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రాముల కోసం ప్రవేశాలను ప్రకటించింది. అందులో ఎంటెక్, ఎంబీఏ, ఎంఏ ఎడ్యుకేషన్ ఎల్ఎల్బీ హానర్స్తో పాటు కొత్తగా ప్రారంభించిన ఎండీఈఎస్, ఎంజేఎంసీ కోర్సులు కలవు. ఈ సందర్భంగా మహీంద్రా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ యాజులు మెదురి మాట్లాడుతూ డిజిటల్ మీడియా, కమ్యూనికేషన్ పాఠశాలలో రెండేళ్ల మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ ఇన్ జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్ ఎంజేఎంసీ ప్రోగ్రామ్ అత్యాధునిక సదుపాయాలు, సంప్రదాయ, కొత్త సాంకేతిక పరిజ్ఞానం ఏఆర్/వీఆర్, ఏఐ, యానిమేషన్, వీఎఫ్ఎక్స్ ఆధారంగా మీడియా మేనేజ్‌మెంట్, స్ట్రాటజిక్ కమ్యూనికేషన్, అడ్వర్టైజింగ్, పబ్లిక్ రిలేషన్స్, వార్తాపత్రికా రచన, ఏఐ % డ% డేటా జర్నలిజం, సినిమా నిర్మాణం, డిజిటల్ స్ట్రాటజీ, కంటెంట్ క్రియేషన్ తదితర రంగాల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు ప్రత్యేకంగా రూపొందించామని తెలిపారు.

ఈ కోర్సులో చేరేందుకు అభ్యర్థులు సైన్స్, ఆర్ట్స్, కామర్స్, ఇంజినీరింగ్ లేదా డిజైన్ బ్యాచిలర్స్ డిగ్రీ ఉండాలన్నారు. ప్రవేశ పరీక్షతో పాటు ఇంటర్వ్యూకు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. సీయూఈటీ పీజీ జీఆర్ఈ జనరల్ స్కోర్లు ప్రవేశ పరీక్షకు ప్రత్యామ్నాయంగా పరిగణనలోకి తీసుకుంటామన్నారు. డిజైన్ ఇన్నోవేషన్ పాఠశాలలో ఎం.డీఈఎస్ ప్రోగ్రామ్‌కు ప్రవేశాలు కలవన్నారు. డిజైన్ ఇన్నోవేషన్ పాఠశాల రెండు సంవత్సరాల మాస్టర్ ఆఫ్ డిజైన్ ఎం.డీఈఎస్లో ప్రవేశానికి అందుబాటులో ఉందన్నారు. ఈ రంగంలో అనుభవమున్న నిపుణుల కోసం రూపొందించిన ఈ కోర్సు ఏఐ, ఏఆర్/వీఆర్, పరిశ్రమ భాగస్వామ్యంతో డిజైన్ సమస్యలను పరిష్కరించడంపై దృష్టి పెడుతుందన్నారు. ఈ ప్రోగ్రామ్‌కు కోసం అభ్యర్థులు ఇంజినీరింగ్, ఆర్కిటెక్చర్, డిజైన్, ఇంటీరియర్ డిజైన్, బీఎఫ్ఏ లేదా తత్సమాన 4 ఏళ్ల డిగ్రీ లేదా ఆర్ట్స్, సైన్స్, కంప్యూటర్ అప్లికేషన్స్‌లో మాస్టర్ డిగ్రీతో పాటు పరిశ్రమ అనుభవం ఉండాలన్నారు. ప్రవేశానికి అభ్యర్థులు ప్రవేశ పరీక్ష, ఇంటర్వ్యూకు హాజరుకావాలన్నారు. సీయూఈటీ పీజీ, సీఈఈడీ స్కోర్లు ప్రవేశ పరీక్షకు ప్రత్యామ్నాయంగా పరిగణనలోకి తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ ప్రోగ్రామ్‌లు ద్వారా భవిష్యత్తుకు కావాల్సిన నిపుణులను తయారు చేయడమే మా లక్ష్యమన్నారు. యూనివర్శిటీలోని ఇతర పాఠశాలలలో మాస్టర్ డిగ్రీ ప్రోగ్రామ్‌లకు అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయని పేర్కొన్నారు. ఎకోల్ సెంట్రల్ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్, ఇందిరా మహీంద్రా స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్, స్కూల్ ఆఫ్ లా, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌తో సహా విశ్వవిద్యాలయంలోని ఇతర పాఠశాలలు అందించే మాస్టర్స్ డిగ్రీ ప్రోగ్రామ్‌ల కోసం అర్హత కలిగిన గ్రాడ్యుయేట్లు, గ్రాడ్యుయేటింగ్ విద్యార్థుల నుంచి కూడా దరఖాస్తులు ఆహ్వానించబడ్డాయన్నారు. ఎకోల్ సెంట్రల్ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్‌లోని ఇంటర్ డిసిప్లినరీ ఎంటెక్ ప్రోగ్రామ్ కంప్యూటర్-ఎయిడెడ్ స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ (సీఏఎస్ఈ), ట్రాన్స్‌పోర్టేషన్ ఇంజనీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ %డ% డేటా సైన్స్ ఏఐ %డ% డీఎస, అటానమస్ ఎలక్ట్రిక్




వెహికల్స్ ఏఈవీలు, వీఎల్ఎస్ఐ డిజైన్ %డ% ఎంబెడెడ్ సిస్టమ్స్, రోబోటిక్స్, స్మార్ట్ గ్రిడ్స్, ఎనర్జీ స్టోరేజ్ టెక్నాలజీ, సిస్టమ్స్ ఇంజనీరింగ్, రోబోటిక్స్, కంప్యూటేషనల్ మెకానిక్స్ సీఓఎం బయో-మెడికల్ డేటా సైన్సెస్ బీఎండీఎస్, కొత్తగా ప్రారంభించబడిన అడ్వాన్స్‌డ్ వైర్‌లెస్ కమ్యూనికేషన్ ఏడబ్ల్యుసీ వంటి ప్రత్యేకతలను అందిస్తుందని తెలిపారు.

ఇందిరా మహీంద్రా స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ద్వారా రెండేళ్ల మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ .ఎంఏ ఇన్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌కు దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయని పేర్కొన్నారు. ఈ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి అభ్యర్థులకు కనీసం 55 శాతం మార్కులతో ఏదైనా విభాగంలో గ్రాడ్యుయేషన్ లేదా బీఈడీ, బీ.ఈఐ.ఈడీ డిగ్రీ ఉండాలన్నారు. అదనంగా నెట్ లేదా సీయూసెట్ (పీజీ) స్కోర్ ఉన్న వారు లేదా విశ్వవిద్యాలయం ప్రవేశ పరీక్ష/ఇంటర్వ్యూలో ఉత్తీర్ణత సాధించినవారు అర్హులు అన్నారు. స్కూల్ ఆఫ్ లా అందించే మూడేళ్ల ఎల్ఎల్బీ హానర్స్ ప్రోగ్రామ్ కోసం ఏదైనా విభాగంలో డిగ్రీ కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. కనీసం 60 శాతం మార్కులు అవసరమన్నారు. సీఎల్ఏటీ పీజీ 2025 లేదా ఎల్ఎస్ఏటీ పీజీ స్కోరు ఉన్న వారు లేదా యూనివర్శిటీ ప్రవేశ పరీక్ష/ఇంటర్వ్యూలో ఉత్తీర్ణత సాధించినవారు అర్హులు అన్నారు. స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అందించే ఎంబీఏ ప్రోగ్రామ్ విద్యార్థులను మారుతున్న వ్యాపార పరిస్థితులకు సిద్ధం చేసేలా రూపొందించామన్నారు. ఏదైనా విభాగంలో గ్రాడ్యుయేషన్ కలిగిన అభ్యర్థులు జీఎంఏటీ, సీఏటీ, జీఆర్ఈ, లేదా ఎంయూఎంఈటీ స్కోర్ ఆధారంగా ఇంటర్వ్యూ/గ్రూప్ డిస్కషన్ ద్వారా ఎంపిక చేయబడతారన్నారు. ఈ ప్రోగ్రామ్‌లో బిజినెస్ అనలిటిక్స్, ఫైనాన్స్, డిజిటల్ బిజినెస్ కలవన్నారు. మహీంద్రా విశ్వవిద్యాలయం నిర్వహించే పీజీ ప్రవేశ పరీక్ష, తదుపరి ఇంటర్వ్యూలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన అభ్యర్థులకు, విశ్వవిద్యాలయం పీజీ అడ్మిషన్ కమిటీ సిఫార్సు మేరకు కొందరికి పీజీ టీచింగ్ అసిస్టెంటుషిప్ కలదన్నారు. ఎల్ఎల్బీ హానర్స్ ప్రోగ్రామ్‌కు ఇది వర్తించదన్నారు. దీని ద్వారా నెలకు రూ. 18,000 స్టైపెండ్, విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో ఉచిత వసతి, భోజనం బోర్డింగ్ %డ% లాడ్జింగ్, ఈ రెండు ప్రయోజనాలు కలిసి కూడా పొందవచ్చున్నారు. అభ్యర్థుల అకడమిక్ ప్రొఫైల్, ప్రవేశ పరీక్ష ఫలితాలు, ఇంటర్వ్యూ ప్రదర్శన ఆధారంగా దీనికి అర్హత సాధిస్తారన్నారు.

# విశ్వ నగరాభివృద్ధిని బడ్జెట్‌లో పూర్తిగా విస్మరించారు

## బిఆర్ఎస్ పార్టీ విఫ్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**హైదరాబాద్ - మార్చి 19:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ బడ్జెట్ సమావేశంలో భాగంగా ఈరోజు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తెలంగాణ బడ్జెట్లో మహానగరాభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించకపోవడంపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో వారు మాట్లాడారు. మహానగరాన్ని నలుమూలల అనుసంధానం చేస్తూ ఎంతోమంది ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేర్చే హైదరాబాద్ మెట్రో కు బడ్జెట్లో నిధులు కేటాయించలేదు. హైదరాబాద్ నగరానికి ప్రతి సంవత్సరం పదివేల కోట్లు కేటాయిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నా మాటలు చెప్పడానికే కానీ చేతల్లో ఉండవని మరో మారు నిరూపిస్తూ హైదరాబాదు నగరానికి నిధులుకేటాయించకపోవడంనగరవాసులను తీవ్రంగా అవమానించడమే. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టి పూర్తిచేసిన ఎస్ఎన్డిపి, ఎస్.ఆర్.డి.పి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసిందని చెప్పుకోవడం సిగ్గుచేటు. తెలంగాణను పూర్తి ఆరోగ్యవంతమైన రాష్ట్రంగా మార్చేందుకు మా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారి మార్గదర్శకత్వంలో శంకుస్థాపన చేపట్టిన మల్టీస్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు బడ్జెట్ లో నిధులు కేటాయించలేదు. దీంతో నిరుపేదలకు అందాల్సిన వైద్యం మరింత ఆలస్యం కానుంది. బడ్జెట్లో ఉన్న నగరాన్ని విస్మరించి ముఖ్యమంత్రి ఊహల నగరమైన ఫ్యూచర్ సిటీ కేంద్రంగా నిధుల కేటాయింపు కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారంతో ప్రజలను మోసం చేయడానికి ఒక ఎత్తుగడ మాత్రమేగానీ, అభివృద్ధి సంక్షేమం గురించి కాదన్నారు

# వేతనాలు తక్షణమే ఇవ్వాలని ఎన్యూమరేటర్ల జంట సర్కిల్ కార్యాలయాలను ముట్టడి: డిప్యూటీ కమీషనర్ నీలదీత






**కుత్బుల్లాపూర్ - మార్చి 19:(నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ లో జంట సర్కిల్ కార్యాలయాల కుత్బుల్లాపూర్ గాజులు రామం ముందు వేతనాలను తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎన్యూమరేటల్లు ధర్నా. సర్వే లో పాల్గొని పని చేసిన తమకు వేతనాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆందోళన. డిప్యూటీ కమీషనర్లును నర్సింహ మాల్లారెడ్డి. బయటకు రావాలని నినాదలుఒక్క నీలదీశారు. డిప్యూటీ కమీషనర్లు మాట్లాడుతూ బ్యాంకు అకౌంట్లు లు ఇస్తే, అందులో వేస్తామన్నారు.నేలలు గడుస్తున్నా వేతనాలు చెయ్యడంలో జ్యాపం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్నా లో పెద్ద ఎత్తున ఎన్యూమరేటల్లు పాల్గొన్నారు

# పది ఫలితాల్లో విద్యార్థులు ర్యాంకులు సాధించాలి






**కుత్బుల్లాపూర్ - మార్చి 19:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా నిజాంపేట్ మంజీర వాటర్ ట్యాంక్ పక్కన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవ దినోత్సవం వేడుకలో పాల్గొన్నారు. మాజీ మేయర్ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి,జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల వార్షికోత్సవం దినోత్సవంసందర్భంగావిద్యార్థులకు,ఉపాధ్యాయులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం విద్యార్థుల గౌరవ వందనం అందుకొని,వారి పలు సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించి, అభినందించారు.భాగంగా మాజీ మేయర్ గారిని ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించారు,అనంతరం మాజీ మేయర్ గారు ఉపాధ్యాయులను సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చక్కటి చదువులను,ఎన్నో విద్యా బుద్దులను కలిగి భవిష్యత్ లో ఉన్నత స్థానాలకు ఎదిగి నిజాంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని,అదే విధంగా మన రాష్ట్ర ఖ్యాతిని పెంపొందించాలని ఆకాంక్షించారు,చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు, మాజీ మేయర్ నీలా గోపాల్ రెడ్డి గారి ఆద్వర్యంలో




పాఠశాల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, సిబ్బందికి, విద్యార్థుల తల్లిదండ్రులకు స్వీట్స్,స్నాక్స్,సాఫ్ట్ డ్రింక్ తో కూడిన బాక్స్ లను దాదాపు 900 బాక్స్ లను అందించడం జరిగింది.అనంతరం పదవ తరగతి పరీక్షల సందర్భంగా అందరూ పరీక్షలు చాలా బాగా రాసి,ఉత్తీర్ణత లో మంచి ఫలితాలను రాబట్టాలని విద్యార్థి,విద్యార్థినిలకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆవుల పావని జగన్ యాదవ్, జెడ్ పి హెచ్ ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు రఘునాథ్,విజయ్ భాస్కర్, ఎంఇఓ రామకృష్ణ,జిల్లా మరియు మండల ఉన్నత విద్యాధికారులు,రిటైర్డ్ సీనియర్ ఉపాధ్యాయులు,పాఠశాల ఉపాధ్యాయ బృందం,మరియు సిబ్బంది,విద్యార్థుల తల్లిదండ్రులు,ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం

## ■ కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

**కూకట్‌పల్లి, మార్చి 19, (నవభూమి ప్రతినిధి) :** ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరమని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. ఫతేనగర్ డివిజన్ చెందిన జి .రామకృష్ణ కి రూ.60,000 ల చెక్కు మంజూరైంది. అట్టి చెక్కును బుధవారం కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి సీఎం సహయ నిధి అప్పన్న హస్తంలా ఆదుకుంటుందన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దండుగుల యాదగిరి, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్, కృష్ణా రాజ్ పుత్, మోయిజుద్దీన్, సతీష్ గౌడ్, కుక్కల రమేష్, మల్లికార్జున యాదవ్,



మధు గౌడ్, మేకల రమేష్, రమేష్, సునీల్ యాదవ్, భరతమా తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువశక్తి పథకంలో అర్హులైన కార్యకర్తలు దరఖాస్తు చేసుకోవాలి

## ■ కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

**కూకట్‌పల్లి, మార్చి 19, (నవభూమి ప్రతినిధి) :** రాజీవ్ యువశక్తి పథకంలో అర్హులైన కార్యకర్తలందరూ దరఖాస్తు చేసుకోవాలని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. బుధవారం బాలానగర్ లోని పార్టీ కార్యాలయంలో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కింది స్థాయి కార్యకర్తల పోరాట పటిమ తోనే కాంగ్రెస్ పార్టీ నేడు అధికారంలోకి రాగలిగిందని, వారందరిని కాపాడుకోవాల్సిన బాధ్యత పార్టీపై ఉందన్నారు. పార్టీ అగ్ర నాయకుడు రాజీవ్ రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి రేవంత్ రెడ్డి మాట తప్పని నాయకుడు అయ్యాడని అన్నారు. యువత మహిళల అభివృద్దే లక్ష్యంగా చేసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తుందని, వాటిని వినియోగించుకొని పురోగతి సాధించాలన్నారు. కూకట్



పల్లి నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులతో సూచించారు. పార్టీ వారికి అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు.

# తెలంగాణ ఖ్యాతిని యావత్ ప్రపంచానికి చాటిన భారత క్రికెట్ ఫీల్డింగ్ కోచ్ దిలీప్

### ఇండియా క్రికెట్ టీం ఫీల్డింగ్ కోచ్ దిలీప్‌ను సన్మానం చేసిన విరించి సంస్థ



**శామీర్‌పేట, మార్చి 19 (నవభూమి ప్రతినిధి) :** ఏ సంస్థలో నైనా విజయం సాధించాలంటే దానికి ముఖ్యంగా కృషి పట్టుదల కలిగి ముందుకు సాగాలని ఇండియా క్రికెట్ టీం ఫీల్డింగ్ కోచ్ దిలీప్ అన్నారు. మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలంలోని తూముకుంట మున్సిపాలిటీ పరిధి పోతాయిపల్లిలోని విరించి సంస్థ భారతదేశ క్రికెట్ జట్టు ఫీల్డింగ్ కోచ్ దిలీప్ ను సాదరంగ ఆహ్వానించి శాలువాతో సన్మానించి మూమెంట్ తో సత్కరించారు. అనంతరం భారతదేశ క్రికెట్ ఫీల్డింగ్ కోచ్ దిలీప్ మాట్లాడుతూ ఎవరైనా సంకల్పం లేనిదే ఏ సంస్థలో రాణించలేరని, తాము పనిచేస్తున్న సంస్థ ఎదగాలన్న కృషి పట్టుదల కలిగి ఉండాలన్నారు. ప్రపంచం మొత్తం ఇప్పుడు క్రికెట్ అంటే భారతదేశం వైపు చూసేలా చేశామని గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విరించి సంస్థ సీఈఓ శివాజి, సిటిఓ రాజేష్, ఉపాధ్యక్షులు విక్రమ్ గౌడ్, చీఫ్ ఆర్కిటెక్ చంద్రశేఖర్, విరించి సంస్థ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# బుచ్చిబాబు బిర్యానీ హెూటల్ ఘనంగా ప్రారంభోత్సవం






**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి 19 మార్చి-** వ్యాపారంలో బాగా రాణించి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని తెలుగు జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాడిపల్లి పరమేశ్వర్ ఆకాంక్షించారు. బుధవారం టీకేఆర్ కమాన్ పక్కన ఏర్పాటుచేసిన బుచ్చి బాబు బిర్యాని రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా తెలుగు జర్నలిస్టుల సంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాడిపల్లి పరమేశ్వర్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ మాట్లాడుతూ వ్యాపారంలో బాగా రాణించి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఆకాంక్షించారు. నిర్వహకులు గాడి పల్లి చంద్రమౌళి, ఎల్లా రామిరెడ్డి మాట్లాడుతూ మా బుచ్చిబాబు బిర్యానీ రెస్టారెంట్ లో నాణ్యమైన, రుచికరమైన ఆహార పదార్థాలు వినియోగదారులకు అందిస్తున్నామని తెలిపారు. ఆహార పదార్థాలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలోపాల్గొన్న వారు కార్పొరేటర్ బాణోతు సుజాత నాయక్ , వంగా మధుసూదన్ రెడ్డి , వ్యాపారవేత్త గండె సురేష్ , రెడ్డి జాగృతి స్టేట్ ప్రెసిడెంట్ పిట్ట శ్రీనివాస్ రెడ్డి ,సర్పంచ్ లు కలకుంట్ల కిషెన్ రావు, వేణు , కృష్ణ, రెడ్డి సంగం ప్రెసిడెంట్ కస్తూరి శ్రీనివాస్ రెడ్డి, ఈర్ల శ్రీనితెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాడిపల్లి పరమేశ్వర్ , రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ నల్లపోచమ్మ ఆలయం వద్ద ఘనంగా బోనాలు అగ్నిగుండాలు

- రెండో రోజు కొనసాగిన జాతర ఉత్సవాలు

**కుత్బుల్లాపూర్ – మార్చి 19: (నవభూమి ప్రతినిధి)** కౌడిపల్లి మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో గల శ్రీ నల్లపోచమ్మ ఆలయం వద్ద జాతర ఉత్సవాలు కొనసాగుతున్నాయి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజైన మంగళవారం రోజున అగ్నిగుండాలు బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వహించుకున్నారు ఆలయ పూజారి శివప్పఆధ్వర్యంలో శివసత్తుల నాట్యాలతో భాజా భజంత్రీలతో అగ్నిగుండాలు ఘనంగా నిర్వహించారు భక్తులు అగ్నిగుండాల నుండి నడిచి వెళ్లారు ఎస్సై రంజిత్ రెడ్డి ఆదేశాల మేరకు ఏఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అగ్ని గుండాల వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు అనంతరం ఆలయం ఈవో రంగారావు మాట్లాడుతూ గ్రామ పెద్దల సహకారంతో జాతర ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయని మంగళవారం రోజున అగ్నిగుండాలు బోనాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు బుధవారం రోజున బండ్ల ఊరేగింపు గురువారం రోజున పాచి బండ్ల ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందని గ్రామ పెద్దలు సుదూర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతర ఉత్సవాలను విజయవంతం చేయాలని ఈవో రంగారావు తెలిపారు భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు భక్తులకు నీటి ఎద్దడి లేకుండా ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయడం జరుగుతుందన్నారు అదేవిధంగా అత్యవసర సమయాలలో హాస్పిటల్స్ సేవలు వినియోగించడం జరుగుతుందని తెలిపారు కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు గ్రామ పెద్దలు చిన్నలు గ్రామ ప్రముఖులు భక్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు









# కీసరలో జాబ్ మేళాకు తరలి వచ్చిన మహిళలు

- ఎంఎన్‌సిలో మహిళలకు ఉపాధి అవకాశాలు
- ప్రతి నెల17,500 రూపాయల జీతం
- కొంగరకలాన్ ఫాక్స్ కాన్ కంపెనీలో అవకాశాలు

**కీసర,మార్చ్19,(నవభూమి న్యూస్):** కీసరలో బుధవారం నిర్వహించిన జాబ్ మేళాలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఉద్యోగ అవకాశాలను పొందారని కీసర మాజీ ఉపసర్పంచ్,జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బెలిదే రమేష్ గుప్తా అన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన మహిళలకు మల్టీ నేషనల్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బెలిదే రమేష్ గుప్తా తెలిపారు. కొంగరకలాన్ లో సుమారు రెండు వందల ఎకరాల విస్తీర్ణంలో ఫాక్స్ కాన్ ఎలక్ట్రానిక్ కంపెనీ ఏర్పాటు చేస్తున్నారని,తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని ఆయన వివరించారు. నిరుద్యోగ మహిళల దృష్టిలో పెట్టుకొని ఈనెల బుధవారం కీసర గ్రామపంచాయతీ వద్ద గల కళ్యాణ మండపంలో మెగా జాబ్ మేళా ను నిర్వహించామని తెలిపారు. అర్హత ఉన్న నిరుద్యోగ యువతులు,మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడంతో సుమారు 30 మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయన్నారు. ఎంపికైన మహిళలకు ప్రతి నెల 17,500 జీతం ఉంటుందని అందులో సుమారు 4 వేల



రూపాయలు పిఎఫ్,ఈఎస్ఐ కోసం చెల్లింపులు ఉంటాయన్నారు.కీసర నుంచి ప్రతిరోజు కంపెనీ వద్దకు ఏసీ బస్సులో రావడం పోవడంతో పాటు టీ,టిఫిన్,భోజనం వంటి సదుపాయాలు ఉంటాయని తెలిపారు. ప్రతి రోజు మూడు షిఫ్టుల్లో ఉద్యోగ అవకాశాలు ఉంటాయని,ఓ.టీ చేసిన వారికి రెండింతల వేతనం ఉంటుందని వివరించారు.పదవ తరగతి, ఐటిఐ,డిప్లమా పూర్తి చేసిన అభ్యర్థులు,ఇంటర్మీడియట్,డిగ్రీ ఫెయిల్ అయిన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఎంపికైన మహిళలకు శుక్రవారం నుంచి కంపెనీ వద్దకు బస్సు సౌకర్యం ఉంటుందని తెలిపారు.

# అక్రమార్కులకు కల్పతరువైన గార్ల బైరటీస్ గనులు

**గార్ల, నవభూమి, మార్చి 19:** మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం శేరిపురం సమీపంలోని అడవి ప్రాంతంలో విస్తరించి ఉన్న బైరటీస్ గనులు అక్రమార్కులకు కల్ప తరువు గా మారుతుంది. అటవీ, రెవిన్యూ, పోలీస్ శాఖాధికారుల కళ్ళు కప్పి బైరటీస్ గనుల ప్రాంతం నుంచి ఖనిజాన్ని త్రవ్వకాలు జరుపుతూ అక్రమ మార్గాల ద్వారా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని కడప జిల్లా ప్రాంతానికి తరలిస్తూ లక్షల రూపాయలు గడిస్తున్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్త గూడెం, మహబూబాబాద్ జిల్లా సరిహద్దు ప్రాంతంలో ఈ బైరటీస్ గనుల ఉండటం, గార్ల మండలం శేరిపురం, పోచారం నగరం బాలాజీ తండా రెవెన్యూ పరిధిలోని 57 58 సర్వే నెంబర్లలో ఫారెస్ట్ ప్రభుత్వ భూములు 300 వందల ఎకరాలకు పైగా బైరటీస్ గనులు విస్తరించి ఉన్నాయి. ఈ బైరటీస్ ఖనిజ ప్రాంతాన్ని గత యాభై ఏళ్ల క్రితం కడప జిల్లా కు చెందిన పెద్ద వ్యాపార వేత్త ఉమ్మడి ఖమ్మం జిల్లా మధిర సమీపంలోని సిరిపురం గ్రామానికి చెందిన గిరిజన వ్యక్తి పేరుతో లీజు పొంది మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం శేరిపురం నుంచి బైరటీస్ ఖనిజాన్ని తరలిస్తుండే వారు. గార్ల మండలం శేరిపురం పూర్తి ఏజెన్సీ ప్రాంతం. అయినప్పటికీ ఏజెన్సీ లేని ప్రాంతం పేరుతో బైరటీస్ గనుల నుంచి ఖనిజాన్ని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరగటం నీళ్ళు, నిధులు, నియామకాలు తెలంగాణ ప్రజలకే దక్కాలనే నిబంధనలతో సంకల్పం తో నాడు అధికారం చేపట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గార్ల బైరటీస్ గనుల లీజు ను రద్దు చేసింది. రద్దుకు ముందు మైనింగ్ నిర్వహించే నిర్వహికులు త్రవ్వకాలు జరిపి ఖనిజాన్ని గుట్టలు గుట్టలుగా నిల్వ చేశారు. ఇదే అదనుగా భావించిన కొందరు అక్రమార్కులు గుట్టు చప్పుడు కాకుండా రాత్రి సమయంలో ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా లోడింగ్ చేసి పర్యవేక్షణ జరుపుతున్న మైనింగ్, అటవీశాఖ అధికారులను మచ్చిక చేసుకుని దొంగదారులకు ..

## భారత క్రికెట్ కోచ్ టి.దిలీప్‌కు టెట్రా ఫుట్ బాల్ అకాడమీ సన్మానం





**శామీర్‌పేట, మార్చి 19 (నవభూమి ప్రతినిధి) :** భారత క్రికెట్ జట్టు ప్రస్తుత ఫీల్డింగ్ కోచ్ టి.దిలీప్ ను టెట్రా ఫుట్ బాల్ అకాడమీ క్రీడాకారులు, తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. బుధవారం తూంకుంట మున్సిపాలిటీ పరిధి పోతాయిపల్లిలోని విరించి ల్యాబ్ కు విచ్చేసిన కోచ్ దిలీప్ ను టెట్రా ఫుట్ బాల్ అకాడమీ ఆహ్వానం మేరకు ఫుట్ బాల్ గ్రౌండ్ కు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. క్రీడల్లో మెలకువలు నేర్చుకుంటూ ఆసక్తిగా పట్టుదలతో ముందుకు సాగితే లక్ష్యాన్ని చేరుకుంటారని సూచించారు. కార్యక్రమంలో అకాడమీ కోచ్ వినోద్, తూంకుంట మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షుడు పట్నం నర్సింహారెడ్డి, క్రీడాకారుల తల్లిదండ్రులు ఉదయ్, రవి, సింహాచలం, క్రీడాకారులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తలుపులు పగులగొట్టి బంగారునగలు,డబ్బు చోరీ

### 20 లక్షల బంగారు వెండి, రూ.15లక్షలు చోరీ

### ఊరికి వెళ్లి వచ్చే సరికి ఇళ్లు గుల్ల

**కుత్బుల్లాపూర్ - మార్చి 19:(నవభూమి ప్రతినిధి)** గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తలుపులు బద్దలు కొట్టి బంగారునగలు,డబ్బులు దోచుకొని పరారైనా సంఘటన సూరారం పోలీసుస్టేషన్ పరిధిలోని కర్నూలు కు చెందిన జాఫర్ గాజులరామారం పరిధిలోని వినీష్ ఎన్క్లెవ్ లో జాఫర్ భార్యాపిల్లలు తో ఉంటాడు. వేల్డిండ్పనిచేస్తు,కుటుంబానీ ఫోషించుకుంటాడు.జాఫర్ స్వంత గ్రామానికి వేల్లి తిరిగి నిన్నరాత్రి ఇంటిరాగా,ఇంటి తాళాలు పగులగొట్టి ఉన్నాయి. లోపలికి వేల్లి చూడగా,బీరువా తెరిచి ఉంది. అఃదులో బంగారు,వెండి నగల్తతో పాటు, రు.15లక్షలు కన్పించడం లేదనీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సూరారం పోలీసులు కేసు నమోదు చేశారు

## గార్లలో ఘనంగా మల్లు స్వరాజ్యం వర్ధంతి

**గార్ల, నవభూమి, మార్చి 19:** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, నిజాం నవాబు,పెత్తందార్లు, భూస్వాములపై మాటలతో తూటాలు పేల్చిన వీరవనిత మల్లు స్వరాజ్యం అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి లు అన్నారు. గార్ల మంగపతిరావు భవనం లో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, మాజీ ఎమ్మెల్యే మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లు స్వరాజ్యం చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.రజాకార్లకు మట్టి కరిపించేందుకు సాయుధ దళం లో తుపాకి పట్టిన స్వరాజ్యం, సిపిఎం పార్టీ ఎమ్మెల్యే గా అసెంబ్లీ లో ప్రజల సమస్యల పై తుపాకి తూటాల లాంటి మాట లతో ప్రభుత్వాన్ని నిలదిసిన ధైర్యశాలి అన్నారు.స్వరాజ్యం పోరాట స్ఫూర్తితో మహిళలు, సిపిఎం శ్రేణులు దోపిడీ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం మండల నాయకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు తాళ్లపల్లి రమా, అలవాల రామకృష్ణ, నాగేశ్వరరావు,రాంబాబు,కార్మికులు పాల్గొన్నారు

# దావత్-ఎ-ఇఫ్తార్ విందు

- **ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ,మాజీ శ్రీశైలం గౌడ్**







**కుత్బుల్లాపూర్ - మార్చి 19:(నవభూమి ప్రతినిధి)** హైదరాబాద్ నగరంలోని మూసాపేట్ ప్రగతి నగర్ లో మహమ్మద్ మోయిజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దావత్-ఎ-ఇఫ్తార్ విందులో కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయ, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే శ్రీ ఆరికెపూడి గాంధీ, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎంఏ ఫహీం గార్లతో కలిసి పాల్గొన్నారు.అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేసిముస్లిం సోదరులతో కలిసి అలాయ్ బలాయ్ తీసుకున్నారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ముస్లిం ప్రజలు పవిత్ర రంజాన్ మాసంలో అంతఃకరణశుద్ధితో ఉపవాసాలు ఉంటూ అల్లా ఆశీస్సులు పొందుతారని కొనియాడారు. అల్లా అనుగ్రహంతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు
సిఎం రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క గార్ల నాయకత్వంలో ఈరోజు అన్ని కులాలవారు సంతోషంగా ఉన్నారని అన్నారుఈ కార్యక్రమంలో మహమ్మద్ మోయిజ్,కుస్రు మహమ్మద్, మహమ్మద్ ఆరిఫ్,మహమ్మద్ చోటు, ముస్లిం సోదరులు,కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు,సంక్షేమ సంఘాల నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర దివాలా కోరు బడ్జెట్

- **మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు**
- **బడ్జెట్ అంతా అరచేతిలో వైకుంఠం చూపేలా ఉంది**



**పాల్వంచ మార్చి 19 నవభూమి ప్రతినిధి:** 2025 -2026 సంవత్సరానికి కాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ దివాలా కోరు బడ్జెట్ లా ఉందని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా అయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ బడ్జెట్ పేద ప్రజల వ్యతిరేక బడ్జెట్ అని, ఈ బడ్జెట్ అంతా ఢిల్లీకి మూటలు పంపే బడ్జెట్ అని,రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసే బడ్జెట్ అని, 6 గ్యారంటీలతోపాటు ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలకు వెన్నుపోటు పొడిచే బడ్జెట్ అని అన్నారు. ఇది పూర్తిగా అంకెల గారడీగా తలపించే బడ్జెట్, వికలాంగులకు, వృద్ధులకు ఇచ్చిన హామీలపైన బడ్జెట్లో ప్రస్తావించకపోవడం సిగ్గుచేటన్నారు. పేదల సంక్షేమాన్ని గాలికి వదిలేశారని పేర్కొన్నారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను పేక మేడల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కుప్ప కూల్చిందని, కరోనా కంటే డేంజర్ ఈ కాంగ్రెస్ ప్రభుత్వ మన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి నిరుద్యోగులకు ఒక్క హామీ ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు యాదవ సోదరులకు కోట్లాది రూపాయల లబ్ధి చూపెడితే, ఈ బడ్జెట్లో కాంగ్రెస్ పార్టీ యాదవ సోదరుల ప్రస్తావన లేకపోవడం దుర్మార్గమన్నారు. గురుకుల పాఠశాలలో పిల్లలు చనిపోతే కనీసం పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారంలో ఉండే హక్కు లేదన్నారు. విద్యా బోధన గురించి బడ్జెట్ లో ప్రస్తావన లేదని, ఆటోవాలా మొదలుకొని అన్నదాతదాకా అందరికీ మోసమే జరిగిందనారు. ప్రజాధనాన్ని పార్టీకి పంచిపెట్టే కుట్ర జరుగుతుందని, ఇది కేవలం 40శాతం కమిషన్ల కాంగ్రెస్ బడ్జెట్ అన్నారు. దళితు లకు, బీసీ లకు పూర్తి గా అన్యాయం చేసే, మోస పూరిత బడ్జెట్ అని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి మాటలు చెప్పటం ఎక్కువ, చేతలు తక్కువ అని, ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు అయినా ఎక్కడా కూడా ఇందిరమ్మ ఇల్లు ఆచూకీ లేదన్నారు. ఎన్నికలలో అమలు కానీ హామీలను ప్రజలకు మాయమాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందిని, రాష్ట్రంలో ఏ మూలన చూసినా అవినీతి రాజ్యమేలుతుందన్నారు. కాంగ్రెస్ అసమర్థత విధానాల వల్లనే తెలంగాణ ప్రభుత్వం తిరోగమన దిశలో పయనిస్తుందని, డిమాండ్ల సాధన కోసం రోడ్డున పడిన ఆశా వర్కర్లను పట్టించుకునే నాధుడే లేడని, తెలంగాణ రాష్ట్రంలో ఇంతవరకు ఒక్క రేషన్ కార్డు ఇవ్వకపోవడం దిక్కుమాలిన కాంగ్రెస్ విధానమన్నారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ పై తెలంగాణ ప్రజలు నిప్పులు కక్కుతున్నరన్నారు.

# ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆంక్షలు ఎత్తివేయాలి

- **ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వర్క అజిత్**

**పాల్వంచ మార్చి 19 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థీ, ప్రజా పోరాటాలకు ఉస్మానియా కేంద్రంగా విశ్వవిద్యాలయంలో విద్యార్ధి హక్కులు కోసం కాకుండా క్యాంపస్ వెలుపల జరిగే పోరాటాలకు వెన్నుదన్నుగా ఉస్మానియా నిలుస్తోందినీ ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వర్క అజిత్ తెలిపారు. వందేమాతరం ఉద్యమం మొదలు తెలంగాణ ఉద్యమం వరకు పోరాటాలకు కేంద్రం ఉస్మానియా విశ్వవిద్యాలయంనీ, ఇప్పుడు రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగ్యారంటీలను ఇచ్చి తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిరక్షణ మా ఏడవ గ్యారంటీ అని ప్రకటించి నియంతృత్వ పోకడలు ఇక్కడ చెల్లదంటూ నాడు ప్రగతి భవన్ కంచెలు తీసిన రాష్ట్ర ప్రభుత్వం నేడు క్యాంపస్ లో నినాదాలు, పోరాటాలు, ధర్నాలు ఉండకూడదు అని అప్రజాస్వామిక, నియంతృత్వ సర్క్యులర్ రిజిస్టర్ నరేష్ రెడ్డి చేత జారీ చేయించారనీ విమర్శించారు. ఈ సర్క్యులర్ అప్రజాస్వామ్యం, అనైతికం, తక్షణమే ఈ నిర్ణయం వెనక్కి తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి గా డిమాండ్ చేశారు. విద్యార్థులు సమస్యలు అనేకం ఉన్నాయి. మెస్ బకాయిలు, స్కాలర్ షిప్స్, హాస్టల్స్ రీపేర్లు, పెండింగ్ ఫెలోషిప్స్, రాష్ట్ర బడ్జెట్లో విద్య రంగా అభివృద్ధి కోసం నిధులు, నూతన భవనాలు ,రెగ్యూలర్ కోర్సులను సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు పేరుతో వేలాది రూపాయలు ఫీజులు పెంపు ఈ అంశాలపై విద్యార్థులు ఆందోళనలు చేస్తున్నారు. వీటి గురించి మాట్లాడకుండా విద్యార్థులు గొంతు నొక్కె ప్రయత్నం చేయడం దుర్మార్గం అని అన్నారు. ప్రజాపాలన పేరుతో నియంతృత్వం అమలు చేయడాన్ని వెనక్కి తీసుకుని, తక్షణమే ఈ సర్క్యులర్ వెనక్కి తీసుకోవాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుండాల సుజన్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ, నాయకులు కమల్ రాజ్ వినయ్ తదితరులు పాల్గొన్నారు